REGD. No. ANL 18 ESTD. 1930 28-6-1991 శుక్రవారం రు. 1-50 లు

# జమీన్ రైతు

కలర్ ఆటో జెరాక్స్
రాధా థియేటర్ ఎదురుగా
శ్రీ రాఘవేంద్ర ఆటోజెరాక్స్-నెల్లూరు
ఫోన్ : 23649

సంపుటి: 62 సంచిక: 26 స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి సంపాదకుడు : నెల్లూరు శైలేంద్రప్రసాద్

## నలుగురు భామల నడుమ

## నలిగిపోతున్న ముఖ్యమంత్రి

రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయాలు నాలుగు స్తంభాలాటగా మారిపోయాయి. అధిష్ఠాన వర్గం తెరపైనుంచి రాజీవ్‌గాంధీ అదృశ్యమైపోవడంతో, రాష్ట్రనేతలు ఎవరికి వారే యజమానులుగా తయారయ్యారు. ఇదివరకు రాష్ట్రంలో సమ్మతి అసమ్మతి వర్గాలమాత్రమే వుండేవి ముఖ్యమంత్రికి

**హైదరాబాదు వార్తా కథనం**

అనుకూలంగా, ప్రతికూలంగా వర్గాల విభజన జరగడం ఆనవాయితీ. ఇప్పుడు పరిస్థితి మారింది. ఏ నాయకుడికానాయకుడు తనవర్గం అస్తిత్వం కాపాడుకుంటూ పెత్తనం చెలాయించడానికి ప్రయత్నం చేస్తున్నారు. డాక్టర్ చెన్నారెడ్డి, డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి, కోట్ల విజయ భాస్కరరెడ్డి ఎవరికుంపటివారు వెలిగించుకుంటున్నారు. ముఖ్యమంత్రి స్వంతవర్గం వుండనేవుంది. ఇంతమందిని సంతృప్తి పరుస్తూ పాలనచేయడం సాధ్యమయ్యే విషయంకాదు.

డాక్టర్ మర్రి చెన్నారెడ్డిగారికి రాజీవ్ గాంధీ హత్యతో ఎక్కడలేని ఆశలు పుట్టాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు కావాలని కలలుకన్నారు. ఢిల్లీకివెళ్తే ఎవ్వరూ పట్టించుకోలేదు. తిరిగివచ్చి పివినే నాయకున్ని చేయాలని ప్రకటనచేశారు; ఎన్నికలుకాగానే గద్దె తివారిపై ఆశపెట్టుకొని మళ్ళీ ఢిల్లీవెళ్ళారు. ఆయన కోల్డా కొట్టడంతో పివిని సమర్థిస్తున్నట్లు ప్రకటనలుచేశారు. కేంద్రంలో కనీసం మంత్రిపదవి దక్కుతుందనే నమ్మకంతో ప్రమాణస్వీకారానికికూడా హాజరైనారు. కాని శ్రీ పివి, చెన్నారెడ్డిని పట్టించుకోనే లేదు. దానితో పూర్తిగా నిరాశపడిపోయారు గవర్నర్ పదవైనా ఇవ్వాలని ఆయన అనుచరులు ఢిల్లీలో లాబీయింగ్ చేస్తున్నారు.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డిగారిది మరొక కథ. కడపలో గెల్చివుండే కేంద్ర మంత్రి పదవి ఖాయమని ఆయన విశ్వాసం. ఎన్నిక వాయిదాపడడం వెనుక ముఖ్యమంత్రి ప్రమేయం వుందని అనుమానం. దీనితో ఇద్దరి మధ్య మనస్పర్థలు పెరిగాయి ఇటు, అటు మాటలు మోసేవారు, ఇద్దరి మధ్య మాటలు లేకుండా పోయేంత పరిస్థితి తెచ్చారు జనార్దనరెడ్డి గారు. రాజశేఖరరెడ్డి పరిస్థితి వివరించడంతో కోపతాపాలు ఉపశమించాయి. కాని అనుచరులలో ఆవేశం మాత్రం తగ్గడం లేదు. వై. ఎస్‌కు సన్నిహితులైన విద్యుత్ మంత్రి శ్రీ డి ఎల్ రవీంద్రారెడ్డి ఢిల్లీకి వెళ్ళి ఒక సమావేశం పెట్టాడు. ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా జరిపిన సమావేశం ఇది. ఇది అసమ్మతి సమావేశం కాదని, మంచి చెడ్డలు మాట్లాడుకోవడం మినహా మరేమీలేదని బయటకుచెబుతున్నా కొందరు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిపై మాటూమాటా విమర్శలు చేశారట. శాసన సభ్యులు శ్రీ కోదండరెడ్డి, శ్రీ పులి వీరన్న ముఖ్యమంత్రిని మార్చాలన్నంత వరకూ పోయారని వినికిడి. అయితే సమావేశానికి హాజరైన శ్రీ మాదాల జానకిరాం మాత్రం ఆ మాటలు మాట్లాడడానికి లేదని ఖరాఖండిగా చెప్పినట్లున్నాడు సమస్యలువుంటే వర్గానికి ఇద్దరుచొప్పున ఎమ్మెల్యేలనుపంపి, పరిష్కరించుకోవచ్చునన్నది ఆయన ప్రతిపాదన.

మొత్తంమీద డాక్టర్ రాజశేఖరరెడ్డికి మంత్రిత్వం రాకపోవడం ఆయన అనుయాయుల్లో తీవ్ర అసంతృప్తి కల్గిస్తున్నది ఈ అలక తీర్చడానికి రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో పెద్దకోటా వారికి కేటాయించాల్సినట్లుంది. తమకుకూడా సరైనకోటా ఇవ్వకపోతే, వై. ఎస్. వర్గంతో చేతులుకలిపి అసమ్మతిబావుటా ఎగురవేస్తామని చెన్నారెడ్డి వర్గీయులూ బెదరిస్తున్నారు. ఇందుకు నాందిగా వారు కోదండరెడ్డి వంటి తమ ముఖ్యులను వై. ఎస్. శిబిరంలోకి పంపుతున్నారు.

ఈ రీతిగాను చాలవన్నట్లు కొత్తగా కేంద్రమంత్రి అయిన శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి అమరదులా రంగంలోకి దూకాడు. ఇదివరకు వారికి నోరే లేదు. ముఖ్యమంత్రి ఎంపికప్పుడు విజయభాస్కరరెడ్డి వ్యతిరేక వైఖరి అవలంబించడంతో ఇంతకాలం ఆయన పలుకలేకుండా వుండినారు. వారందరికీ కొత్త ఉత్సాహం వచ్చింది. మంత్రి పదవులందగనికి ఇక ముఖ్యమంత్రిని మొదటనుండి నమ్ముకున్న ఎమ్మెల్యేలు వుండనేవున్నారు.

ఈ నాలుగు వర్గాల ఎమ్మెల్యేలూ నలుగురు భామలమాదిరి తయారై ముఖ్యమంత్రిని నలిపి పారేస్తున్నారు. మంత్రిపదవుల పంపకంతో వీరి అలకలు తీర్చాలి. అది మరీ తలనొప్పి తెచ్చే సమస్య; ఎందరికి ఇచ్చినా రాలేదని నిష్ఠూరపడేవాళ్లు వుండనేవుంటారు. ఇవ్వకుండా వాయిదా వేయడం ఇక కుదరను

—కొరవ 7 పేజీలో

NCS NCS NCS NCS NCS NCS NCS NCS NCS

NCS రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి
రోహిణినగర్ (ముత్తుకూరు రోడ్డు), నెల్లూరు_3 ☎ 23538, 26648
(గత 8 సంవత్సరములుగా తల్లిదండ్రుల విశ్వాసము చూరగొన్న నెల్లూరు సెంట్రల్ స్కూల్ మేనేజిమెంటువారిచే నిర్వహించబడు సంస్థ)
ఎ. పి. స్టేట్ సిలబస్‌తో ఇంటర్ సైన్సెస్ (ఇంగ్లీషు మరియు తెలుగు మీడియం) మాత్రమే
అనుభవజ్ఞులైన అధ్యాపకులచే ఇంటర్ యం.పి.సి. మరియు బై.పి.సి. బోధన, ఎంసెట్ శిక్షణ ఇవ్వబడును.
నెల్లూరు పట్టణములో నివసించు విద్యార్థులకు సెమి-రెసిడెన్షియల్ (డే స్కాలర్లకు ప్రవేశము) వసతి కలదు. బస్సు సౌకర్యము బాలికలకు మాత్రమే. బాలికలకు ప్రత్యేక హాస్టల్ వసతి కలదు.
1991-92 సం॥ జూనియర్ ఇంటర్‌నందు చేరగోరు విద్యార్థులకు అడ్మిషన్లు జరుగుచున్నవి.
27-6-91 నుండి తరగతులు ప్రారంభమైనవి
పూర్తి వివరములకొరకు పై అడ్రసులోకాని లేక NCS ఆఫీసు, గాంధీనగర్, (కో-ఆపరేటివ్ బ్యాంకు వెనుక), నెల్లూరు-1లోకాని సంప్రదించండి.
K. S. RAO
CORRESPONDENT

# రైతు నష్టం ఎవరు తీరుస్తారు?

మే మొదటి వారంలో కురిసిన అకాలవర్షాలకు జిల్లా రైతాంగానికి జరిగిన నష్టం ఎవరికీ పట్టినట్లు తోచుకోలేదు. కలెక్టరాది అధికారులు గ్రామాల్లో తిరిగి తీరుదించి రావడం, షరామామూలుగా శ్రీ పిసి రెడ్డి వంటి వారు వివరణ పత్రాలు సమర్పించడం తప్ప రైతు కష్టాన్ని, నష్టాన్ని ఎవరూ పట్టించుకొనేవారెవరూ కన్పడటంలేదు. తడిగుడ్డతో గొంతుకోసినట్లుగా జిల్లా రైతాంగాన్ని తెలియని దెబ్బతీసింది ప్రకృతి. అది తుఫాను కాదు, వరదలు లేవు. ఉరుములు పిడుగులు లేవు, వాతావరణ హెచ్చరికలు వరకు పరిస్థితి మారలేదు. ఏదో మామూలు వాన, రావాల్సినదానికంటే నాలుగు రోజులు ముందుగావచ్చినట్లుమాత్రమే కన్పించింది. అందువల్లే పత్రికల్లో వార్తలు లేవు, నాయకుల హామీలు ప్రకటనలు లేవు, మంత్రుల రాకపోకలూ లేవు. వాన వది వెలియగానే అందరూ దానిమాటే మర్చిపోయారు.

కాని రెండవవారు పంట చేతికివచ్చే సమయంలో కుండలతో క్రుమ్మరించినట్లు కురిసిన వానకు వేలాది ఎకరాలలో వరిపంట ధ్వంసమైంది. నరికిపెట్టిన చెరకు గడలు తెప్పలుగా తేలాయి. అరటి గెలలు విరిగి పడిపోయాయి. ప్రత్తిపంట ధ్వంసమైపోయింది. రాశులుపోసిన ఉప్పు కరిగి నీరైపోయింది. రైతుకు ఎన్నివిధాలా నష్టం జరగాల్నో, అన్నివిధాలా జరిగింది. కానీ అనుకున్నవారులేరు, పట్టించుకున్నవారసలేలేరు. ఎన్నికల సందడి, రాజీవ్ హత్యానంతర పరిణామాలు, ఎన్టీ రామారావుగారి వగలివేషాలు, ఢిల్లీలో ప్రభుత్వం ఏర్పాటువంటి రాజకీయ సంఘటనల నడుమ రైతు బాధలు ఆర్చేవాడు తీర్చేవాడు ఎవ్వరూ కన్పడలేదు.

ముఖ్యమంత్రి మనసుపెట్టి ఆలోచించాలిగానీ ఇప్పటికీ మించిపోయిందేమీలేదు. వ్యవసాయమంత్రిని తక్షణం నెల్లూరుకు పంపి; అధికారులు, రైతు ప్రతినిధులతో సమావేశం జరిపి రైతుకు ఊరటనిచ్చే రీతిలో నష్టపరిహారం చెల్లించాలి. జిల్లావాసి రాష్ట్రనేత అయినాకూడా జిల్లారైతులు అనాథలైనట్లు బాధపడాల్సిరావడం అన్యాయం.

### కోవూరు చక్కెర ఫ్యాక్టరీ

కోవూరు చక్కెరఫ్యాక్టరీ పాలకవర్గం ... ఈ పరిస్థితులలో సుబ్బారెడ్డి బాధ్యతలు తీసుకున్నారు. అప్పటివరకు 7 శాతంగాటని రికవరీ వచ్చిన వీరు 9.24 కి పెంచగలిగారు. వచ్చిన చెరకును వచ్చినట్లే ఆడించడమే ఈ పెరుగుదలకు కారణం. చెరకుసాగు విస్తీర్ణం బాగా పెంచారు. ఫలితంగా 1988-89 లో లక్షా 28 వేల టన్నుల చెరకు ఆడించగా, 1990-91 సీజనుకు రెండులక్షల 16 వేల టన్నుల క్రషింగ్ జరిగింది. సరాసరి రికవరీకూడా

చేస్తున్నారు ఫ్యాక్టరీని శ్రీ సుబ్బారెడ్డి.

### లేగుంటపాడు సాక్షరత- ఏమా ప్రజావెల్లువ?

కోవూరు మండల సాక్షరత వాలంటీర్ల సదస్సు 21 తేది లేగుంటపాడులో అద్భుతంగా జరిగింది. సినిమా షూటింగ్ సభలకు వచ్చినట్లు జనం వేల సంఖ్యలో హాజరైనారు. ప్రజల ఉత్సాహాన్ని చూసిన కలెక్టర్ శ్రీ జె రాజు ఆనందం పట్టలేకపోయారు. ఈ సదస్సుకు ఆయనే అధ్యక్షుడు. అక్షరాలు నేర్చుకొనే వారికి ప్రతిభ పరీక్ష పెట్టారు. ఆ సమాధాన పత్రాలు స్వయంగా చదివి, సంతసించి, అందర్నీ అభినందించి వెళ్ళారు. సద

# చక్కెర ఫ్యాక్టరీకి సంతృప్తికర సేవ!

పదవీకాలం ఈ నెలాఖరుతో ముగుస్తున్నది. మూడుసంవత్సరాల సంతృప్తికరమైన సేవలో చేర్మన్ శ్రీ సామంతు సుబ్బారెడ్డి పదవీ విరమణ చేయబోతున్నారు. అదృష్టం బాగుంటే, ముఖ్యమంత్రి కరుణిస్తే తిరిగి శ్రీ సామంతు సుబ్బారెడ్డిగారే పర్సన్ ఇన్‌చార్జిగా నియమితులయ్యే అవకాశంవుంది. లేకుంటే ఎన్నికలవరకు అధికారుల పెత్తనంలో వుండిపోవలసివస్తుంది.

అద్భుత విజయాలేవీ సాధించలేకపోయినా, శ్రీ సుబ్బారెడ్డి తన పదవీకాలంలో పట్టాలు తప్పివుండిన ఫ్యాక్టరీని దారిలో పెట్టటానికి మంచి ప్రయత్నమే చేశారు. ఆయన పెత్తనానికొచ్చే నాటికి ఫ్యాక్టరీ నష్టాలతో, కష్టాలలో మూతపడే పరిస్థితిలో వుండింది. ఏరోజు పనిచేస్తుందో, ఏరోజు మూతపడుతుందో తెలియని పరిస్థితులలో రైతులు విసిగిపోయి వుండినారు. ఫ్యాక్టరీ ఖాతాలో చిల్లిగవ్వ నిధి లేదు. పైగా భరించరాని నష్టాలు.

8.67 శాతానికి చేరుకున్నది. వచ్చేసంవత్సరం 3 లక్షల చెరకు ఆడుతుందట. ఇందుకోసం 68 లక్షల పెట్టుబడితో అదనపు యంత్రాలను బిగించారు. ఫ్యాక్టరీ సామర్థ్యాన్ని 1250 నుండి 2500 టన్నులకు పెంచడానికి కేంద్రప్రభుత్వంనుండి అనుమతి సంపాదించారు. డిస్టిలరీ పెట్టడానికి కేంద్రం సమ్మతించింది. ఈ యూనిట్ స్థాపిస్తే చెరకురైతులపంట పండినట్లే! మరో 3, 4 వందలమందికి ఉద్యో

స్సులో డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ సతీష్‌చంద్ర, మండలాధ్యక్షుడు శ్రీ పి. రమణయ్య, ఎం డి ఒ శ్రీ మస్తానయ్య, వి ఆర్ కాలేజి ప్రిన్సిపల్ శ్రీ కె. సుందరరామరెడ్డి, ఇనమడుగు, లేగుంటపాడు సర్పంచ్‌లు శ్రీ ఎ దశరథరామరెడ్డి, శ్రీ జెట్టి బలరామరెడ్డి, వాలంటీర్ల నాయకులు శ్రీ టి. ప్రసాదరెడ్డి, శ్రీ ఎన్. సుధాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సదస్సు చివర సాంస్కృతిక ప్రదర్శనలు

# లేగుంటపాడు సాక్షరత సక్సెస్

గాలు దొరుకుతాయి. సుబ్బారెడ్డి హయాంలో చెప్పుకోదగ్గ మరొకవిశేషం- ఫ్యాక్టరీలో సమ్మె అన్నదే లేకుండా జాగ్రత్తపడటం.

కొత్తగావచ్చే పాలకవర్గం ఏదో కాని, దారిచేతికి వచ్చిన విస్తరిలాగా తయారు

జరిగాయి.

### కావలి డాక్టర్ నష్టం 23 లక్షలు

రాజీవ్‌గాంధీ హత్యానంతరం కావలి టౌన్‌లో జరిగిన విధ్వంసకాండలో తన ఆస్పత్రికి ఇరవైమూడున్నర లక్షల నష్టం

## జిల్లావార్తలు

వాటిల్లిందని మున్సిపల్ చేర్మన్ డాక్టర్ ప్రభాకరరెడ్డి, నష్టం పరిశీలనకు వచ్చిన కమిటీకి నివేదించారు. పగిలిపోయిన ఆధునిక వైద్య పరికరాలను ఫర్నిచరును కమిటీకి చూపించారు.

ఈ కమిటీ సభ్యులు ఈ ఆస్పత్రితోపాటు శ్రీ నేరెళ్ళ ద్వారా సుబ్రహ్మణ్యం మెడికల్ షాపు, శ్రీ గుర్రం వరదహా, కిరోసిన్ డిపో తదితరాలనుకూడా సందర్శించారు.

### కావలి చోరీలు

కావలి టౌన్ స్టేట్ బ్యాంకు ప్రక్కనే వున్న గడియారం రమణమ్మ అనే మహిళ ఇంటిలో 21 తేది రాత్రి దొంగలు పడి దోపిడీచేశారు. ఇంట్లోదూరి రమణమ్మను చితకకొట్టి, ఆమె వంటిమీదవున్న 8 సవర్ల నగలు పెరుక్కోవడంతోపాటు, బీరువాలోని నగదు, నట్రా కూడా ఎత్తుకొని పోయారట.

పోలీసు దర్యాప్తు చేస్తున్నది-చేస్తూనే వుంటుందికూడా!

• • •

ట్రంకురోడ్డులోని విజయలక్ష్మి క్లాత్ సెంటర్‌లో పెట్టివుంచిన ఒక గుడ్డల పార్శిలను 22 తేది మిట్టమధ్యాహ్నం ఎవరో అపహరించుకపోయారట. పట్టపగలు, అందరి కళ్ళలో మన్నుకొట్టిన ఆ చోర నిపుణుడెవరో గాని, పిల్చి సన్మానం చేయవచ్చు. ★



## ❖ శ్రద్ధాంజలి

అజాత శత్రువు, ఆదర్శ క్రీడాకారుడు
మాకందరికి అత్యంత ఆప్తుడు

**శ్రీ టి. కృష్ణారావు, (కృష్ణప్ప) పి.ఇ.టి.**

19_6_91 తేది అకస్మాత్తుగా మమ్ములనందరినీ వదలి దివికేగినాడు. వారికి సజలనయనాలతో శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

వి. యస్. రామచంద్రరావు
కలవకూరు వెంకటరమణారెడ్డి
జి. అంజనేయులురెడ్డి, పి.ఇ.టి.
డా॥ పి. పెంచలరెడ్డి
చివుకుల సుధాకర్
కలవకూరు చంద్రశేఖరరెడ్డి

టి.వి. రమణ, మద్రాసు
జి. దయాకర్‌రెడ్డి, పి.ఇ.టి.
లాడె మోహనరావు, పి.ఇ.టి.
కలవకూరు శ్రీనివాసులురెడ్డి
బి. వి. రామిరెడ్డి, పి ఇ.టి.
కూరపాటి ప్రభాకరరెడ్డి

ఎ. వి. సుబ్బారాయుడు
జి. శంకరయ్య
ముచ్చాలి సుబ్బారెడ్డి
పి. శ్రీనివాసులు
వాడా శ్రీనివాసులురెడ్డి, ముత్తుకూరు
గుళ్ళపల్లి సత్యనారాయణ

# నెల్లూరు విశేషాలు
## విలేఖరుడు

### శివరాజన్ పత్తాలేదు!

రాజీవ్‌గాంధీ హత్యలో కీలకపాత్ర వహించిన ఒంటికంటి గుంటనక్క శివరాజన్, నళిని ... ఆచూకీ కోసం నెల్లూరు పోలీసులు వేట కొనసాగిస్తూనే వున్నారు. మద్రాసు నగరంలో సిబిఐ అధికారులు పన్నిన వత్తును తప్పించుకోవడానికి ఈ కిరాతకులిద్దరూ నెల్లూరు తీర ప్రాంతంలో చేరివుంటారన్న అనుమానం కల్గడంతో జిల్లా పోలీసు యంత్రాంగం తడను నుండి కావలి వరకు పటిష్ఠ తీరగ్రామాలన్నీ కోదించి వడపోస్తున్నది. సముద్రంలోకి తెప్పలు, పడవలు రాకపోకలు సాగించే అవకాశం వున్న ప్రతి ప్రదేశంలోను నిఘావేసివున్నారు పల్లెపాలెంను ప్రతిక్షణం ప్రత్యేకతతో గమనిస్తున్నారు. ఎస్.పి. వంటి ఉన్నతాధికారులు కారంకోటాలం పాటు శ్రీహరికోట దీవులలో మకాంపెట్టి పోలీసు యంత్రాంగాన్ని సమాయత్తం చేశారు. జిల్లా అంతటా ఈ ఇద్దరు నిందుల ఫోటోలతోకూడిన వాల్‌పోస్టర్లు అతికించారు. అయితే ఎంత వెతికినా జాడ దొరకడంలేదు మద్రాసు అధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలు అందేవరకు గాలింపు కొనసాగుతుంది.




### నష్టాల కమిటీ

రాజీవ్‌గాంధీ హత్యానంతరం విధ్వంసకాండతో జరిగిననష్టం అంచనావేయడానికి రాష్ట్రప్రభుత్వం నియమించిన కమిటీ 3వ తేది నెల్లూరు జిల్లాలో పర్యటించింది. ప్రభుత్వ సీనియర్ కార్యదర్శి శ్రీ ఎస్. రే ఈ కమిటీకి ఛైర్మన్. ముగ్గురు ఇతర కార్యదర్శులు సభ్యులు. కావలి, బుచ్చిరెడ్డి పాలెం, నెల్లూరు, గూడూరు, వెంకటగిరిలలో ధ్వంసమైన ప్రైవేటు ఆస్తులను పరిశీలించారు. కావలి డాక్టర్ ప్రభాకరనాయుడు, బుచ్చి శ్రీ మేనకూరు బాలకృష్ణారెడ్డిలకు జరిగిన నష్టం తీవ్రమైనదని కమిటీ అభిప్రాయపడింది. నెల్లూరు సండేమార్కెట్ వ్యాపారులు, నిర్మల్‌బార్ యజమాని శ్రీ పి.అయ్యల్‌రెడ్డి తదితరులు కమిటీకి వినతి పత్రాలు సమర్పించారు.

### ప్రమాదకరంగావున్న కలరా వ్యాధి

నెల్లూరు టౌనులోను, చుట్టు ప్రక్కల గ్రామాలలో కలరావ్యాధి ప్రమాదకరంగా వ్యాపిస్తుంది. ఇప్పటికే ఈ మహమ్మారికి పదిమంది బలై పోయారు. ఇందుకూరుపేట, కోటపల్లి, గూడూరు, పెళ్ళకూరు, అనుమసముద్రంపేట, ముత్తుకూరు, వెంకటాచలం, సర్వేపల్లి వంటి గ్రామాలన్నింటిలో కలరా విస్తృతంగా వుంది. నెల్లూరు టౌనులోని వనాలపేట, రెడ్డిగుంట రోడ్డు వంటి ప్రాంతాలు కలరా బారిదికి లోనయ్యాయి. అధికారులు వార్తలందిన గ్రామాలన్నింటికీ సిబ్బందిని పంపి తగిన చర్యలు చేపడుతున్నారు.

నెల్లూరు టౌనులో డ్రైనేజి వ్యవస్థ విఫలంకావడం ఇటువంటి అనర్థాన్నింటికి దారితీసింది. నిన్నటినుంచి, అయ్యాలకాల్వ ఉప్పొంగి ఏ. సి. బొమ్మ మీదుగా ట్రంకురోడ్డు మొత్తం మురుగునీరు పారుతున్నాయి. దాన్ని పట్టించుకున్నవారే లేరు. డ్రైనేజి మ్యాన్‌హోళ్ళన్నీ వరద రాకడకి గురైనట్లున్నాయి. చెత్త తొట్లు ఖాళీచేసేవారులేక, మురిగిపోయి, దుర్గంధం వెదజల్లుతున్నాయి ఈగలు, దోమల బాధ చెప్పనవసరంలేదు. మునిసిపాలిటీ పూర్తిగా మొద్దునిద్రపోయివుంది. ప్రజలకు ఇక ఆ దేవుడే దిక్కు!

### రోటరీక్లబ్‌కు కొత్త అధ్యక్షుడు



నెల్లూరు రోటరీక్లబ్ నూతన అధ్యక్షుడుగా పాలిటెక్నిక్ కాలేజి రిటైర్డ్ ప్రిన్సిపాల్ శ్రీ కొండా బలరామరెడ్డి ఎంపి

—తరువాత 7 పేజీలో

ఒకే అమ్మాయిని నలుగురు ఉమ్మడిగా ప్రేమించడం
మన మెపుడైనా చూశామా! ఈ వింత చూడాలంటే
మధురానగరికి రండి!




**A BC**

**అబ్రార్ కోచింగ్ సెంటర్**

Opp. హోటల్ శివమ్, ఆచారివీధి
నెల్లూరు-ఫోన్స్ : 28892, 27893

**1991 EAMCET లో Medical సీటు**

190వ ర్యాంకుతోపాటు అనేక ఇంజనీరింగ్ సీట్లు
సాధించిన సంస్థ.



బి వి శ్రావణకుమార్
H. T No. 33367

**EAMCET-1992 లాంగ్‌టర్మ్**
క్లాసులు ప్రారంభం 5-8-91

**ABRAR Junior College**

ప్రారంభం : 1991-92 సం॥ నుండి
Junior MP/BiP గ్రూపులకు
అడ్మిషన్లు జరుగుచున్న వి.

- రెసిడెన్షియల్/సెమి రెసిడెన్షియల్ వసతి
- పరిమిత హాస్టల్ వసతి
- వ్యక్తిగత పర్యవేక్షణ

**అన్ని స్కూళ్ళ, కాన్వెంట్ల యూనిఫారం వస్త్రములు మిల్లుధరలకే లభించును**



**Vimal JUNCTION** | **Vimal SILK HOUSE** | **Vimal CREATIONS**

A.C.SHOW ROOM KAPU STREET, NELLORE
DEALERS : BINNY, RAYMONDS

ఎందుకీ నిర్వేదం?

# రాజేంద్రప్రసాద్ రిటైరౌతాడట!

"హఠాత్తుగా అస్వస్థతకు గురికావడం వల్ల, సమయానికి కావలసినంతగా లేనందువల్ల ఈ ఏడు రాష్ట్రప్రభుత్వ అవార్డు స్వీకరించడానికి నేను వేదికవద్దకు కాస్త ఆలస్యంగా వెళ్ళాను. కాని, ఒక దినపత్రిక (ఆంధ్రభూమి) నేను తప్పతాగినందువల్ల ఆలస్యంగా వచ్చానని పేర్కొన్నది. ఇలా మానసికంగా నన్ను క్రుంగదీసే మరికొన్ని సంఘటనలు నన్ను ఆత్మహత్యకు ప్రేరేపించాయి. లేనిపోని వదంతులు సృష్టించే ఈ సినిమారంగంలో నేనెందుకుండాలి? అందుకే వచ్చే జనవరినుంచి నేను చిత్రసీమకు గుడ్‌బై చెప్పదలిచాను. అని హాస్య చిత్రాలలో హీరోగా వాసికెక్కిన రాజేంద్రప్రసాద్ చేసిన ప్రకటనకు దిగ్భ్రాంతిచెందని వారులేరు. ఆయన చాలాకాలంగా సినిమా రంగంలో వుంటున్నారు. ఈపరిశ్రమలోని వ్యక్తుల మనస్తత్వాలు తెలుసు అయినా ఈ ప్రకటన ఏమిటో ఎవరికీ అంతుబట్టడంలేదు. అమెరికా వెళ్ళొచ్చాక విశాఖపట్నంలో స్టూడియో కట్టిస్తానన్నారు. ఏదో ఫ్యాక్టరీ పెడతానన్నారు. ఎప్పుడూ అందరితో నవ్వుతూ పలకరించే రాజేంద్రప్రసాద్ ఇంతగా మారిపోవడానికి కారణమేమిటో కాలమే తెలియజేయగలదు. ★

# అమలతో పెళ్లికి గ్రీన్‌సిగ్నల్!

"నాకూ, చిత్ర నిర్మాత డి. రామానాయుడు పుత్రిక లక్ష్మికి 18-2-85 న మద్రాసులో వివాహం జరిగింది. మనస్పర్థలవల్ల మూడేళ్ళుగా మేము దంపతులుగా కలిసి ఉండలేకపోయాం. ఈ పరిస్థితుల ప్రాబల్యం మూలంగా మా వివాహం రద్దుకు పిటిషన్ దాఖలు చేస్తున్నాం. నా వయసు 31 మా ఏకైక పుత్రిక నాలుగున్నరేళ్ళ నాగసంధ్య తన తల్లివద్దనే ఉండవచ్చు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ ప్రాంతంలో 1767 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మించిన భవంతిని లక్ష్మికే వదిలేస్తున్నాను," అని నాగార్జున మద్రాసు కోర్టులో పిటిషన్ దాఖలుచేసి చాలాకాలమైంది. నాగార్జున తరఫున, లక్ష్మి తరఫున వకీల్ వీరరాఘవన్ హాజరయ్యారు. లక్ష్మి తన విన్నపంలో తనకు మనోవర్తి అక్కర్లేదని పేర్కొంది. జూన్ 19న న్యాయమూర్తి పి. కృష్ణస్వామి ఇద్దరికీ విడాకులు మంజూరు చేశారు.

నాగార్జున, అమల ప్రేమించుకున్నారని సినిమారంగం అంతటా చాలా కాలంగా వినిపిస్తోంది. అందుచేత, ఇద్దరూ ఇక వివాహం చేసుకుంటారేమో!

## నాగేశ్వరరావు నటించే 'రగులుతున్న భారతం'

'మహాత్మాగాంధీ పిలుపు మేరకు స్వాతంత్ర్య సమరంలో ఆంగ్లేయుల తుపాకులకు ఎదురునిల్చి, కారాగారంలో మగ్గి, స్వరాజ్య సముపార్జనలో తనవంతు కర్తవ్యాన్ని నిస్వార్థంగా నిర్వర్తించిన ఒకగాంధేయవాదిని అనుకోని పరిస్థితులలో నలభై సంవత్సరాల అనంతరం ప్రభుత్వం గుర్తించి స్వదేశానికి తీసుకొస్తుంది. ఈనాటి సమాజాన్ని దర్శించే పరిస్థితుల ఆ గాంధేయవాదికి ఏర్పడితే, పసుపురాలి కుటుంబశ్రేయం ఈనాటి పరిస్థితికి దర్పణం పడితే, ఇప్పటి రగులుతున్న భారతాన్ని చూపిన ఆ మహామనిషి హృదయస్పందన ఎలావుంటుందనేది ఈ చిత్రం ఇతివృత్తం, అన్నారు పల్లా సుబ్రహ్మణ్యం. ఈయన కథ, మాటలు సమకూర్చి నిర్మిస్తున్న మైత్రామూవీస్‌వారి 'రగులుతున్న భారతం' స్క్రిప్టు వినగానే అక్కినేని

—తరువాయి 11 పేజీలో

# కథ లేకుండానే హక్కుల అమ్మకం!

విదేశాలకు కప్పతాళ్ళు ఎగుమతిచేసి నవమన్మథపుసిరి పొందిన ఒక తనికీ సినిమా తీయాలన్న పిచ్చిపట్టింది కర్ణాటకలో. సూట్‌కేసులో నోట్లు కుక్కుకుని ఓ శుభముహూర్తాన బెంగుళూరుకు బయలుదేరాడు. ఇలాంటి లవటలకోసం పొంచివుండే ఒక దర్శకుడు తపీమని వలలో వేసుకున్నాడు. "స్టేట్ రౌడీ, అసెంబ్లీ రౌడీ" చిత్రాలు హిట్ అయ్యాయిగనక మనచిత్రానికి "కేంద్ర రౌడీ" అని పేరు పెడదాం - అని ఆ దర్శకుడు అనగానే 'ఆహా! నేను నక్కతోక తొక్కి బయలుదేరాను,' అని ఉప్పొంగిపోయాడు నిర్మాత. హడావిడిగా రెండు డ్యూయెట్లు, ఒక సోలోసాంగ్, ఒక ఏడుపు నేపథ్యగానం ఏ సన్నివేశానికైనా సరిపోయేలా రికార్డు చేయించేశారు. ఆ తర్వాత ఒక శుభముహూర్తాన ఆ కన్నడచిత్రం షూటింగ్ ప్రారంభమైంది. తమాషా ఏమిటంటే ఇంత హంగామా జరిగినా ఆ చిత్రానికి ఇంకా కథ సిద్ధమవలేదు. ఒక త్రీస్టార్ హోటల్లో ఇద్దరు రచయితలు వీడియో కేసెట్లు చూస్తూ కథను వండడంలో బుర్రలు వేడెక్కించుకుంటున్నారు. ఈలోగా కొన్నిపత్రికలలో "కేంద్ర రౌడీ" చిత్రాన్ని కన్నడ పరిభాషలో తీయనున్నట్లు ప్రకటనలువెలువడ్డాయి, అంతే. ఇద్దరు ముగ్గురు తెలుగు నిర్మాతలు ఆ టైటిల్‌కు ఆకర్షితులై హుటాహుటిన బెంగుళూరుకు బయలుదేరారు పోటీలుపడి ఆ చిత్రం హక్కులు కొనడానికి. వీళ్ళు బేరమాడుతున్నా అసలు కథ ఇంకా సిద్ధమవలేదన్న విషయం వాళ్ళకు తెలియనేలేదు.

మనవాళ్ళ తెలివితేటలకు ఏడ్వాలో నవ్వాలో అంతకన్నా తెలియడంలేదు. ★

స్వయంకృతమా?

# విశ్వనాధ్‌కు పనేమీ లేదు!

చిరంజీవి హీరోగా ఏడిద నాగేశ్వరరావు ప్రారంభించిన చిత్రం స్క్రిప్టు వర్క్ అవుతున్నప్పుడు "సంగీత" పేరిట చిత్రం మొదలెట్టిన డైరెక్టర్ కె. విశ్వనాథ్ ప్రస్తుతం ఖాళీగా వున్నట్లే. "సిరిమువ్వల సింహనాదం" చిత్రం విడుదల కాకపోవడంతో ఒకప్పుడు "శంకరాభరణం, సాగరసంగమం, స్వాతిముత్యం" చిత్రాల దర్శకుడుగా అవార్డులు సన్మానాలు, సత్కారాలు, బ్రహ్మరథాలు అందుకున్న విశ్వనాథ్‌కు ఇటువంటి పరిస్థితి ఎందుకు వచ్చిపడింది? విశ్వనాథ్‌లో ఒక నటుడు, సాంకేతిక నిపుణుడు క్రియాశీలంగా వున్నారు. ఏ సన్నివేశాన్ని ఎలా తీస్తే ప్రేక్షకులు తాదాత్మ్యం చెందుతారో ఆయనకు తెలిసినట్లుగా మరెవ్వరికీ తెలీదు. మన సంప్రదాయం, మన కళారూపాలు, మన జాతి ఔన్నత్యం ఎగ్గొట్టను కళాత్మక విలువలతో అపురూపంగా తెరకెక్కించాలనే ఆయనకృతంకూడా గొప్పదే. కాని ఆయన తీసుకునే ఇతివృత్తాలు కాస పేలవంగా వుండడంవల్లే ఎంతటి సాంకేతిక నైపుణ్యం విశేషంగా చూపించినా ఇదివరకటిలాగా ఆయన చిత్రాలకోసం ప్రేక్షకులు ఎగబడడంలేదు. చాలావరకు ఆయన చిత్రాలకు కథను ఆయనే సమకూర్చుకోవడం తగ్గించుకోవాలి. రసవత్తరమైన ఇతివృత్తాల

—తరువాయి 11 పేజీలో




శ్రుతిమించని శృంగారం, సున్నితమైన హాస్యం

# మైనర్ రాజా

అనాటి జమీందార్లు, రాజాలు భార్యలతో పాటు ఉంపుడుగత్తెలను కూడా పోషిస్తూ వుండేవారు. ఈ ఉంపుడుగత్తెలతో జమీందార్లు, రాజాలు ఒక ప్రత్యేకమైన శృంగార సామ్రాజ్యాన్ని సృష్టించుకునేవారు. ఉంపుడుగత్తెం వల్లనే వారి మగతనం శిఖరాగ్రస్థానంలో వున్నట్టు భావించేవారు. మరో ఆసక్తికరమైన విషయమేమంటే, ఈ ఉంపుడుగత్తెలు వయసుడాది. వంపు పీడి, శృంగారానికి పోటీగా తోడుపడలేని స్థితికివచ్చి ప్రక్కకు తొలిగినప్పుడు, అలాంటి ముసలి ఉంపుడుగత్తెకు వారి శృంగార అనుభవాన్ని బట్టి ఆ జమీందార్లు, ఆ రాజాలు వారికి ప్రతినెలా పెన్షనుగా డబ్బు చెల్లించవలసిందే! అనాటి ఈ విలాస విషయాలను ఆధారంచేసుకొని కథైమజీ కథ అల్లారు. ఈ తరహా ఉంపుడుగత్తెం విలాస వాతావరణం ఆ రోజుల్లో ఉభయ గోదావరి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఎక్కువగా వుండేది. ఆ ప్రాంతపు వాతావరణాన్ని ఈ చిత్రంలో పొందుపరచినట్లుంది.

కథకంటే, దర్శకుడు కాట్రగడ్డ రవి

చిత్ర సమీక్ష
★
గ్రిద్దలూరు గోపాలరావు

తేజ నడిపించిన కథనం బాగుంది. చిత్రాన్ని ఆసక్తికరంగా చూసేందుకు అవసరమైన అన్ని ఆకర్షణలు పుష్కలంగా అమర్చాడు దర్శకుడు. శృంగారానికి కొరతలేదు. వినోదానికి వెలితిలేదు. ఫైటింగులంటీరు విసుగనిపించదు. జంధ్యాల సంభాషణల్లోని గోదావరియాస వినాలనే ఉత్సాహం కలిగిస్తుంది. విద్యాసాగర్ సంగీతం కమ్మగా వినిపించింది సురేష్ కెమెరా దృశ్యాలను అందంగా కనుపరుస్తుంది.

కాంచన అనే ఉంపుడుకత్తె యింటికి మైనర్ రాజా (రాజేంద్రప్రసాద్) రావటం, ఆయన రాగానే కాంచన, ఆమె తల్లి ఆయనకు వినోదం కల్గించటంతో శృంగారానికి నాంది ప్రస్తావనలు జరుగుతాయి. కాంచన ఇల్లు ఖాళీచేస్తుంది. ఆ ఇంట్లో సీత (రేఖ) అనే బడిపంతులమ్మ చేరుతుంది. ఆ ఇల్లు ఖాళీచేసినసంగతి తెలియదు అందువల్ల ఆ ఇంట్లో చేరిన సీతకూడా కాంచనలాగా ఉంపుడుగత్తెనని మైనర్ రాజా ఆ ఇంట్లోకి ప్రవేశించడం, అతని దాబుదర్పంచూసి అతను పెళ్ళిచూపులకు వచ్చినట్టు సీత ఆమె తల్లిదండ్రులు భావించి సంభాషణలోకిదిగటం, మైనర్ రాజా తనధోరణిలో మాట్లాడడం, ద్వందార్థాలతో యీ సన్నివేశంలో శృంగారం పరాకాష్ఠ నందుకుంటుంది. ప్రేక్షకులు మంచి వినోదాన్ని అనుభవిస్తారు.

ఇలా శృంగారసామ్రాజ్యాన్ని ఏలుతున్న మైనర్ రాజాకు ఆ ఊరి పంచాయితీ ప్రెసిడెంటు (కోట శ్రీనివాసరావు) పోటీ పడతాడు. మైనర్ రాజాకు సీతకు అక్రమ సంబంధం అంటగట్టి తన పార్టీ జనంతో గోంచెయ్యిస్తారు. చివరికి మైనర్ రాజా సీతను వివాహంచేసుకుంటాడు. దీంతో మైనర్ రాజాను ప్రేమిస్తున్న సంతాన లక్ష్మి చింతాక్రాంతురాలవుతుంది. మైనర్ రాజాకు రెండవభార్యగా సంతానలక్ష్మిని తనయింటికి తీసుకపోతుంది సీత. చివరన మైనర్ రాజా ప్రెసిడెంటును చిత్తుచేస్తాడు. ఈ సన్నివేశాలన్నిటినీ దర్శకుడు నేర్పుగా చిత్రీకరించాడు. అందువల్ల కథలో పస లేకపోయినా చిత్రం చూడబుద్ధిపుడుతుంది.

మైనర్ రాజాగా రాజేంద్రప్రసాద్ ఇటు హాస్యాన్ని అటు శృంగారాన్ని మరోవైపు ఫైటింగులు గొప్పగా నిర్వహించాడు. అవసరమున్న ప్రతిసన్నివేశం రాణకెక్కింది. సంతానలక్ష్మిగా శోభన మొదట్లో అల్లరిపిల్లగా తర్వాత పట్టుదల గల అమ్మాయిగా చక్కగా నటించింది. కోట శ్రీనివాసరావు విలన్ క్రూరంగా వుంది. సీతగా రేఖకూడా వున్నంతలో హుందాగా నటించింది. మిగతా బ్రహ్మానందం, నర్రా, మల్లికార్జునరావు, వై. విజయ వగైరాలు వారిస్థాయిని నిలబెట్టుకున్నారు. ★

## విశ్వనాథ్

(9 వ పేజీ తరువాయి)

కోసం కంచుకాగడా పెట్టి వెతకాలి. దక్కని కథను హృద్యంగా తెరమీద మలచడంలో ఆయన దిట్ట అంటేత, ఈ గాప్ లో ఆయన మంచి కథంకోసం అన్వేషిస్తుంటారని అర్థం. ★

## గ్రీన్ సిగ్నల్

(9 వ పేజీ తరువాయి)

నాగేశ్వరరావు వెంటనే నటించడానికి అంగీకరించాడు. స్క్రీన్ ప్లే, దర్శకత్వం జల్లాజి శ్రీధర్. జులై ఆఖరువారంనుంచి దాదాపు 80 రోజుల్లో షూటింగ్ పూర్తి చేసుకొనేఈచిత్రంలో గొల్లపూడి మారుతీరావు, తనికెళ్ళ భరణి, బాబూ మోహన్ ధర్మవరపు సుబ్రహ్మణ్యం, వై విజయ, మౌనిక, కరుణాల, దాసరి అదిగాగం వారు పాల్గొంటారు.

అక్కినేని అంగీకరించిన మరోచిత్రం అనుపమ ప్రొడక్షన్స్‌వారిది. ఇందులో ఈయన సర్దారుగా నటిస్తున్నారు. నరేష్ సరసన నాయిక ఎంపిక జరగాలి. కథ, మాటలు: పరుచూరి సోదరులు. సంగీతం: రాజ్-కోటి. నిర్మాత: పి. బలరాం. సమర్పణ: కాట్రగడ్డ ప్రసాద్.

## చప్పబడిన "చైతన్య"

రసవత్తరమైన కథ, సమర్థులైన దర్శకత్వశైలి చిత్రాన్ని అంగీకారసిద్ధి సినిమా వాణిజ్యీకరణకు పటిష్ట స్థితి మెట్టుకు నాగార్జున ప్రేక్షకులు వెంటపడతారని ఎలా అనుకున్నాడో అర్థం కావటంలేదు. ఈ చిత్రాన్ని కొన్న బయ్యర్లు ఎంతగానో నష్టపోయారు. రాయక రాయక ఇంగితం శ్రీనివాసరావు ఈ చిత్రానికి సంభాషణలు రాస్తే, ఆయనకూ చెడ్డపేరొచ్చింది. ప్రేక్షకులను తక్కువ అంచనావేసి తీసిన మరో చిత్రం ''మైనర్ రాజా'' కూడా అపజయం పొందినట్లు వార్తలొస్తున్నాయి.

## రమాప్రభ సమర్పించే "అప్పుల అప్పారావు"

రమాప్రభ దగ్గర దుర్బ్బరైన రాజేంద్రప్రసాద్‌తో ''అప్పుల అప్పారావు'' అనే హాస్యప్రధాన చిత్రాన్ని సమర్పించడానికి సన్నాహాలుపూర్తిచేసింది. శోభన నాయిక. ఇ. వి. వి. సత్యనారాయణ దర్శకుడు. రాజేంద్రప్రసాద్ అమెరికా పర్యటన పూర్తిచేసుకుని వచ్చిన వెంటనే ఈ చిత్రం షూటింగ్ ప్రారంభమవుతుంది. ★

National నిప్పో స్పెషల్

నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరికొత్తగా 'టాప్‌సీల్'తో నాణ్యతకి సంబంధించిన I.S.I. చిహ్నంతో వస్తుంది. టాప్‌సీల్ వున్న మొట్టమొదటి పేపర్ ల్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధి చెందిన మట్సుషిటా ఎలక్ట్రిక్ - జపాన్ వారి (నేషనల్ పానసోనిక్ టెక్నిక్స్ ప్రొడక్ట్స్ తయారీ దారులు) సాంకేతిక విధానంతో తయారు చేయబడి, అత్యుత్తమంగా పని చేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది.




National నిప్పో

ప్రపంచ ప్రసిద్ధి చెందిన
జపాన్‌లోని మట్సుషిటా ఎలక్ట్రిక్ వారి
సాంకేతిక విధానంతో తయారుచేయబడింది

డా॥ సి. ఎం. కె. రెడ్డి
మద్రాసు.

పలుదేశాల డాక్టర్ల జరుపు 'వ్యాస్కులర్ సర్జరీ సమీక్ష' సమావేశమునకు ఒక నెల రోజులపాటు అమెరికా వెళ్ళుచున్నారు. జులై నెలలో మద్రాసులో వుండరు. గమనించండి.

N

# నారాయణ కోచింగ్ సెంటర్

హరనాథపురం - నెల్లూరు· Phone : 22052

# 1991 EAMCET

పరీక్షకు మా కోచింగ్ సెంటరులో శిక్షణపొంది ఘన విజయాన్ని సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు

## 1991 EAMCET ఇంజనీరింగ్‌లో



వి. కిరణ్ కుమార్
H. T. No. 80303

## 10వ ర్యాంకు

సాధించి మా విద్యాసంస్థకు అఖండ కీర్తి చేకూర్చిన

చిరంజీవి వి. కిరణ్ కుమార్‌కు

మా హృదయపూర్వక అభినందనలు.

ఈ విద్యార్థికి IIT లో 96 వ ర్యాంకు వచ్చినది.

## ఇప్పటివరకు అందిన సమాచారాన్ని బట్టి ఉత్తమ ర్యాంకులలో కొన్ని

| పేరు | H-T నం. | ర్యాంకు | పేరు | H-T నం. | ర్యాంకు | పేరు | H-T నం | ర్యాంకు | పేరు | H-T నం. | ర్యాంకు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| వి. కిరణ్ కుమార్ | 80808 | 10 | సి. నిస్సార్ అహమ్మద్ | 28278 | 505 | పి. జీవన | 77854 | 934 | ఎస్ శ్రీనివాస్ సుబ్రమణ్యం | 66939 | 1294 |
| ఎన్. బృందావిహారి | 89591 | 41 | గణేష్‌కుమార్ | 27611 | 531 | ఎం. విజయకుమార్ | 42025 | 946 | ఎ. వైకుంఠం | 77448 | 1320 |
| ఎల్. నారాయణరెడ్డి | 81840 | 45 | కె కవిత | 70848 | 558 | బి. ఎస్. చౌదయ్య | 81488 | 960 | పి. అనిల్‌కుమార్ | 26157 | 1332 |
| బి. క్రిష్ణకిషోర్ | 77884 | 49 | వి. వసుంధర | 89890 | 559 | ఎం.ఎస్.ఎస్.డి. ప్రసాద్ | 78861 | 961 | యం. లక్ష్మి | 81772 | 1342 |
| ఎం. ఎస్. చక్రవర్తి | 45985 | 57 | పి వి. రమణమూర్తి | 80139 | 571 | పి. ఖాదర్‌బాషా | 76699 | 971 | కె జయశ్రీ | 76810 | 1342 |
| ఎ. హరిక్రిష్ణ | 82185 | 61 | ఓబెద్ | 88053 | 574 | డి. రామారావు | 17789 | 982 | పి విజయరామ్ | 92620 | 1357 |
| జి విజయభాస్కర్ | 75688 | 68 | పి. లక్ష్మణరావ్ | 48851 | 589 | ఎస్. సుధాకర్ | 28709 | 1004 | పి. శ్రీరాములు | 75808 | 1379 |
| జె. రామకృష్ణ | 66706 | 100 | టి అరుణ | 21186 | 604 | ఎస్‌కె. రోజ్‌బాషా | 67951 | 1011 | సి సుదర్శనరెడ్డి | 77071 | 1383 |
| పి క్రిష్ణశ్రీ కాంతరెడ్డి | 92067 | 119 | జి శ్రీకాంత్ | | 605 | వై. తులసీరాంసాయి | 80949 | 1011 | కె శ్యామ్‌ప్రసాద్ | 65826 | 1404 |
| వి. అరుణ | 82870 | 122 | పి సురేఖ | 74588 | 614 | వి. పి. చక్రవర్తి | 28260 | 1020 | ఎ మహేశ్వరరెడ్డి | 76964 | 1449 |
| ఎ. శశికాంత్ | 78680 | 158 | ఎం విద్యాసాగర్ రెడ్డి | 97670 | 633 | ఎస్‌కె జిలానీబాషా | 75924 | 1058 | డి.వి. రమణప్రసాద్ | 76994 | 1449 |
| కె వి. ఎస్ ఎన్. మూర్తి | 75872 | 166 | ఎం. ఎ. వి. రామనాథక్రిష్ణ | 76526 | 648 | వి. శ్రీనివాసులు | 77898 | 1064 | డి. శ్రీనివాసరావు | 57579 | 1483 |
| డి. సీతారాం | 28074 | 181 | ఎస్. శ్రీనివాస్ | 96100 | 674 | బి. వెంకటరమణ | 76678 | 1066 | వై. ప్రేమ్‌కుమార్ | 70819 | 1503 |
| బి.సూర్యనారాయణమూర్తి | 76594 | 189 | ఎం. శ్రీనివాసులు | 78864 | 686 | సి. హెచ్. కోటారాజి | 88169 | 1068 | ఎస్. శ్రీనివాసరావు | 84678 | 1548 |
| యం. నగేష్ | 82944 | 220 | సి హెచ్. శ్రీనివాసరావ్ | 28706 | 718 | శ్రీధర్ | 28586 | 1088 | పి. శ్రీనివాస్ | 77685 | 1591 |
| ఎస్ వి. బ్రహ్మానందం | 66588 | 264 | పి. శ్రీకాంత్ | 59817 | 718 | పి. హేమలత | 28210 | 1090 | యం. చంద్రకిషోర్ | 62828 | 1606 |
| టి. శ్రీను | 76756 | 274 | ఎ. శ్రీహరి | 80488 | 756 | ఎం. అనిల్ | 88195 | 1100 | కె స్వామినాథ్ | 92181 | 1630 |
| పి. వసంతకుమార్ | 91022 | 280 | ఎస్. పి. శ్రీధర్ | 88431 | 763 | ఎ వెంకటరావు | 79845 | 1104 | యం ఆర్ లక్ష్మీ నారాయణ | 76834 | 1656 |
| టి. శ్యామ్‌కుమార్ | 76900 | 280 | కె. విజయ్‌కుమార్ | 77667 | 780 | కె. విద్యాసాగర్ | 88064 | 1114 | కె నాగరాజు | 77911 | 1676 |
| కె జయమ్మ | 28176 | 316 | డి. హెచ్ శ్రీనివాస్‌బాబు | 82955 | 785 | పి దామోదరరెడ్డి | 77918 | 1123 | యం అనంత్ | 76877 | 1704 |
| కె. వి. రమణారెడ్డి | 77541 | 321 | ఎస్ జయపాల్ రెడ్డి | 78070 | 817 | నాయుడు | 28187 | 1128 | ఎస్. విజయ్ | 74596 | 1726 |
| ఎల్. రమణమూర్తి | 85158 | 331 | ఎ. వి. కె నాగేశ్వరరావు | 94208 | 820 | వి. విజయాధరి | 60865 | 1129 | బి శ్రీనివాసరెడ్డి | 74788 | 1744 |
| ఎస్ శ్రీకాంత్ | 81858 | 331 | ఓ. చంద్రమోహన | 88677 | 838 | కె. లెనిన్‌బాబు | 67050 | 1146 | సి హెచ్ ఎస్ ఎస్ రెడ్డి | 88104 | 1746 |
| కె. కిషోర్ కుమార్ | 82061 | 348 | బి. త్రిలోక్‌చంద్ర | 42970 | 841 | ఎస్.ఎం.వి. మనోహర్‌రెడ్డి | 77547 | 1174 | యం. రామ్‌మోహనరావు | 61515 | 1764 |
| ఎస్. శ్రీనివాసులురెడ్డి | 76890 | 365 | బి ప్రదీప్‌కుమార్ | 44868 | 858 | పి.జె. ప్రేమ్‌నాథరెడ్డి | 81242 | 1205 | జి గోవిందరెడ్డి | 95678 | 1773 |
| ఎ. ఆర్. మాధవ్‌క్రిష్ణ | 91872 | 366 | బి. శ్రీనివాసరావ్ | 76188 | 869 | జె రవీంద్రకుమార్ | 40998 | 1214 | ఎన్. నూరుల్లా షరీఫ్ | 88504 | 1795 |
| డి. పవీణకుమార్ | 80886 | 380 | కె హేమవరప్రసాద్ | 77800 | 883 | కె. మధుసూధన | 88768 | 1220 | డి నవీన్‌కుమార్ | 60875 | 1854 |
| పి. శ్రీకాంత్ | 76101 | 398 | ఆర్. శ్రీనివాస్ | 75846 | 888 | ఎం. సుధాకర్‌రెడ్డి | 67833 | 1226 | కె. శశిబిందు | 81165 | 1898 |
| ఆర్. వెంకటేశ్వర్లు | 28289 | 428 | సిహెచ్. రాజశేఖర్ రెడ్డి | 88176 | 892 | కె ప్రదీప్‌కుమార్ | 82111 | 1231 | ఎస్ వేణుగోపాల్ | 56908 | 1903 |
| పి వి. హరిగోపాల్ | 67090 | 434 | జి మురళీ కృష్ణ | 81808 | 898 | ఆర్. నరేంద్రనాథ | 43199 | 1246 | టి కె. మహేశ్వరరావు | 92870 | 1911 |
| డి రామిరెడ్డి | 81809 | 436 | డి. ప్రమోద్‌కుమార్ | 28846 | 900 | | 87880 | 1251 | సిఎల్ చెన్నకేశవరెడ్డి | 68185 | 1914 |
| ఎం. వెంకటఅప్పాజీ | 98480 | 450 | కె. శ్రీవాణి | 28547 | 908 | కె. జయశంకర్ | 81042 | 1260 | యం. రాజశేఖర్ | 49091 | 1928 |
| ఎ. శేఖర్ | 78180 | 462 | ఎస్. శ్రీకాంత్ | 78086 | 908 | ఎ. వి. శేఖర్ | 76666 | 1264 | టి. మహేష్‌కుమార్ | 62287 | 1939 |
| ఆర్ శ్రీనివాసరెడ్డి | 88905 | 478 | ఎం.కె వి కేదార్‌నాథ్ | 78547 | 908 | ఎస్. శ్రీకర్ | 95893 | 1276 | | | |
| వి సుబ్బారావు | 88007 | 490 | ఎస్. రమేష్ | 76638 | 912 | | | | | | |
| ఆర్ వల్లికార్జున | 49174 | 499 | | | | | | | | | |

మిగతా పూర్తి వివరాలు త్వరలో ప్రకటిస్తాం.


Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press-Nellore.